
మెగా చెక్కును అందిస్తున్న మంత్రి ఆర్కేరోజా


చేయూత సభకు భారీగా హాజరైన మహిళలు

వైఎస్సార్‌సీపీతోనే అతివకు అందలం

- మధ్యవయస్సు మహిళలను ఆదుకునేందుకే చేయూత
- ఇలాంటి పథకం దేశంలో ఎక్కడా లేదు
- రూ.11.06 కోట్ల చేయూత చెక్కు పంపిణీ
- మంత్రి ఆర్కేరోజా

నగరి : మహిళల ఆర్థిక అభివృద్ధికి, సంక్షేమానికి వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. నగరి ఏజేఎస్ కల్యాణ మండపంలో శుక్రవారం 4వ విడత వైఎస్సార్ చేయూత చెక్కు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ మధ్యవయస్సు మహిళల కష్టాలను దూరం చేయడమే చేయూత లక్ష్యమన్నారు. ఈ పథకం దేశంలో ఎక్కడా అమలులో లేదన్నారు. ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన వాగ్దానం మేరకు రూ.75 వేలు అందిందన్నారు. నగరి రూరల్, అర్బన్ ప్రాంతాలకు చెందిన మహిళలకు 4వ విడత చేయూత కింద రూ.11.06 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. నాలుగు విడతల్లో రూ.44.23 కోట్లు లబ్ధి కలిగిందని వివరించారు. అంతేగాక ఆసరా, సున్నావడ్డీ రుణాలు, పేదలందరికీ ఇళ్ల పథకాల ద్వారా మహిళలు లబ్ధిపొందారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధిని చూసి తట్టుకోలేని ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. సార్వత్రిక ఎన్నికల్లో జరిగే యుద్ధం పేదలకు, పెత్తందార్లకు మధ్య మాత్రమే అని పేద, మధ్యతరగతి ప్రజలు ఆలోచించాలని సూచించారు. జగనన్న ఇస్తున్న ప్రతి సంక్షేమాన్ని మీ ఆడపడుచు అయిన తాను ప్రతి కుటుంబానికీ అందించానన్నారు. ఇతర రాష్ట్రాల్లో మీ బంధువులుంటే అడిగి చూడండి అక్కడి ప్రభుత్వం కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో ఎలాంటి సేవలు అందించిందని, అప్పుడే మీకు తెలుస్తుంది జగన్‌మోహన్ రెడ్డి కోవిడ్ సమయంలో ప్రజలకు ఎంతటి సేవలు అందించారో అన్నారు. ఐదేళ్లలో జగనన్న అందించిన పాలన 14 ఏళ్లలో చంద్రబాబు ఎందుకు అందించలేదన్నారు. ఎండలో తిరిగి ఇంటికి వెళితే మన చేయి ఫ్యాన్ తిరిగే బటన్‌పైకే వెళుతుందని ఆ బటన్ వేస్తే చల్లని గాలి సేద తీరుస్తుందన్నారు. అలాగే పోలింగ్ బూత్‌లోకి వెళ్లినపుడు ఫ్యాన్ బటన్లను నొక్కితే ఐదేళ్ల చల్లని పాలనను జగనన్న అందిస్తారని పేర్కొన్నారు. జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ మంచి జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో మభ్యపెట్టేందుకు వచ్చేవారిని నమ్మొద్దన్నారు. ఆలోచించి అడుగేస్తే సువర్ణపాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, మున్సిపల్ కమిషనర్ మంజునాథ్‌గౌడ్, వైస్‌చైర్మన్లు బాలన్, వెంకటరత్నం, ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీ కన్నియప్ప, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

64 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నగరి : అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ప్రభుత్వం సీఎం సహాయ నిధి కింద ఆర్థిక సాయం చేసి ఆదుకుంటోందని మంత్రి ఆర్కేరోజా తెలిపారు. ఆమె శుక్రవారం తన నివాసం వద్ద 64 మందికి రూ.45.74 లక్షల సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రమాదాలు, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాల వారిని ఆదుకుంటున్నామన్నారు. కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఆరోగ్యపరమైన సమస్యలతో ఇబ్బందులు పడేవారికి సీఎం సహాయనిధి ఆపన్న హస్తంలా నిలుస్తోందన్నారు. నియోజకవర్గంలో 355 మందికి రూ.4.46 కోట్లను సీఎం సహాయనిధి ద్వారా అందించినట్టు పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచినట్టు తెలిపారు. మన రాష్ట్రంతోపాటు హైదరాబాద్, చెన్నై, బెంగళూరులోని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లోను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు.


నగరి : సహాయనిధి చెక్కులు అందుకున్న వారితో మంత్రి ఆర్కేరోజా

బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

పుత్తూరు: వడమాలపేట మండలం కల్లూరు పంచాయతీకి చెందిన కె.రామ్మూర్తి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.2 లక్షలు మంజూరైంది. ఈ మేరకు చెక్కును పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. లబ్ధిదారుడు మాట్లాడుతూ తన వైద్యానికి అయిన మొత్తాన్ని అందజేసిన సీఎం జగనన్నకు, మంత్రి రోజమ్మకు తన కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుందన్నారు. కార్యక్రమంలో వడమాలపేట మండల వైఎస్సార్ సీపీ నాయకులు చైతన్య, గంగాధరం, జగన్నాథరెడ్డి, చిన్నయ్య, సుబ్రమణ్యంగౌడ్, కుమారస్వామి మొదలి, నరసింహులు, గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


పుత్తూరు: వడమాలపేట వాసికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న మంత్రి రోజా

ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం

శ్రీరంగరాజపురం : ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడిని నిజం చేస్తూ ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ సాధనే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని జగనన్న ఆరోగ్య సురక్ష జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రవిరాజు అన్నారు. మండలంలోని వెంకటాపురం సచివాలయం పరిధిలోని చిన్నమాకులపల్లెలో సర్పంచ్ అనిత, ఎంపీటీసీ సభ్యురాలు ఏసమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిరాజు మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ తరహాలో మెరుగైన వైద్యం అందించడం కోసం గ్రామస్థాయిలో ఉన్న రోగులను గ్రామాల్లోనే ఆరోగ్య సిబ్బంది గుర్తించి, వారికి మెరుగైన వైద్యం అందించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమమే జగనన్న ఆరోగ్య సురక్ష అని అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలోనూ ఇన్ని లక్షల ఆరోగ్య క్యాంపులు నిర్వహించలేదని, భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహిస్తున్నామని, ఈ ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. త్వరలో ప్రపంచ గిన్నిస్ బుక్‌లో స్థానం చోటు దక్కుంతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఎంపీడీఓ మోహన్‌మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటినీ జల్లెడ పట్టి ప్రజల ఆరోగ్య సమస్యలు, అవసరాలను గుర్తించడమే కాక వాటిని పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా నాణ్యమైన వైద్యసేవలు పొందుతున్నారన్నారు. ప్రతి క్యాంప్‌లో 14 రకాల పరీక్షలతోపాటు 172 రకాల మందులను ఉచింతంగా అందజేస్తున్నారన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించారు. ఆరోగ్య సురక్ష క్యాంపులో 688 మంది పాల్గొనగా, అర్హులైన 34 మందికి కంటిఅద్దాలను అందజేసి, 22 మంది రోగులను జిల్లా ఆస్పత్రికి సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరి, గోపినాథ్, శృతిభార్గవి, సర్పంచ్‌లు చిట్టి మహేష్, విజయ, నాయకులు కాళప్ప, గోవిందయ్య, రమేష్, ఏకాంబరం, గిరి తదితరులు పాల్గొన్నారు.


అంగన్‌వాడీ పోషకాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న డాక్టర్ రవిరాజు, ప్రజాప్రతినిధులు,అధికారులు

క్లుప్తంగా

నేడు మండల మీట్

పెనుమూరు(కార్వేటినగరం): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకే మండల సర్వ సభ్యసమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వర రావు తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు విధిగా హాజరై , విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే మండల స్థాయిలోని అధికారులు గత సమావేశంలో ప్రజా ప్రతినిధులు తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించిన రికార్డులతో విధిగా హాజరు కావాలన్నారు. అధికారులు గైర్హాజరైతే ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు.

కషాయాలతో తెగుళ్ల నివారణ


మాట్లాడుతున్న డీపీఎం వాసు

పాలసముద్రం : జీవామృతం, కషాయాల వినియోగంతో తెగుళ్ల నివారించవచ్చని చిత్తూరు ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం వాసు తెలిపారు. శుక్రవారం రైతులకు ఎస్‌కేఆర్ పురంలో జీవామృతం, కషాయం తయారీ విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులు ప్రకృతి వ్యవసాయంలో పంట సాగు చేసిన రైతులకు చీడపీడలు నివారణకు జీవామృతంతోపాటు కషాయం పిచికారీ చేయాలని తెలిపారు. దేశీయ ఆవుపేడ 10 కిలోలు, ఆవు మూత్రం 10 లీటర్లు, నల్లబెల్లం 2 కిలోలు, పప్పు పిండి 2 కిలోలు, పుట్టమట్టి కిలో వంతున 20 లీటర్ల నీటితో కలిపి వారం రోజులు పులియపెట్టాలన్నారు. ఇలా తయారు చేసిన కషాయాన్ని తెగుళ్ల నిరారణకు వాడాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేష్ బాబు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి మహిళలు అండగా నిలవాలి


మాట్లాడుతున్న ఎంపీపీ లత

కార్వేటినగరం: ప్రజలకు మంచి చేసే ప్రభుత్వానికి మహిళలు అండగా నిలవాలని ఎంపీపీ లత అన్నారు. శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ ప్రజలు, ఉద్యోగులకు అండగా సీఎం జగనన్న ప్రభుత్వం నిలుస్తోందని, అలాంటి ప్రభుత్వం ఎల్లప్పుడు కొనసాగేలా మహళలు ఆశీర్వదించాలన్నారు. న్యాయం కోసం నిరసన తెలిపిన అంగన్ వాడీ కార్యకర్తలను చంద్రబాబు నాయుడు గుర్రాలతో తొక్కించిన రోజులు మరిచి పోలేమన్నారు. ఆశావర్కర్లకు రూ.500 వేతనం ఇచ్చి ఊడిగం చేయించుకున్న చంద్రబాబును ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ధ్యేయం


మాట్లాడుతున్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు

కార్వేటినగరం: ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శేఖర్‌రాజు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు తెలిపారు. మండలంలోని ఎంఎం విలాసం సచివాలయం ఆవరణలో శుక్రవారం సర్పంచ్‌లు పవన్‌కుమార్, జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సీఎం జగనన్న ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. ఫ్యామిలీ ఫిజీషియన్, తాజాగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు ప్రవేశపెట్టి, ప్రజల ఆరోగ్యానికి పూర్తి భరోసా ఇస్తున్నారని చెప్పారు. ఎంపీటీసీ దేశమ్మ, వైద్యాధికారి భువనేశ్వరి, పంచాయతీ కార్యదర్శి జయప్రకాష్, మాణిక్యంరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ


సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న రాంప్రసాద్ రెడ్డి

నిండ్ర: మండలంలోని కోప్పేడు గ్రామంలోని దళితవాడ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం భూమి చేశారు. తుడా నిధులతో రూ.16 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి మంత్రి రోజా సోదరుడు రాంప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఆయన మట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దీప, మాజీ సర్పంచ్ అనిల్, నాయకులు చెంచమ్మ, మహేష్, సత్య రాజ్ పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి


వెదురుకుప్పం: సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు


శ్రీరంగరాజపురం: బహుమతులతో విద్యార్థులు

వెదురుకుప్పం: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు, ఆశయాలతో ముందుకు సాగాలని ఎంఈవో మహేశ్వర రావు అన్నారు. మండలంలోని పచ్చికాపల్లం జెడ్పీ హైస్కూల్ ప్లస్‌లో శుక్రవారం వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికీ క్రమశిక్షణే గీటురాయి అన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించి, అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరారు. అంతకు ముందు సరస్వతి పూజలు చేశారు. క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సిద్దయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురంలో..

మండలంలోని గంగమ్మ గుడి జెడ్పీ హైస్కూల్, 49 కొత్తమిట్టపల్లె జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం వార్షికోత్సవం ఘనంగా జరుపుకున్నారు. పదో తరగతి విద్యార్థులు ఓంకారం తీర్చిదిద్ది, పూజలు చేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ విద్యతోపాటు అన్ని రంగాల్లోనూ విద్యార్థులు ప్రావీణ్యం పొందాలని సూచించారు. అనంతరం మురళి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని ఉచితంగా అందజేశారు. ఎంఈవోలు అరుణాచలం రెడ్డి, సబర్మతి, సర్పంచ్‌లు లక్ష్మమ్మ, ఢిల్లెయ్య, హెచ్‌ఎం రమేష్, శాంతి, టీచర్లు బండి ప్రభాకర్ రెడ్డి, హిమాచలపతి, షణ్ముగం, జానికిరామ్, నాయకులు దామునాయుడు, మణి పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే లక్ష్య నిర్దేశం

పాలసముద్రం : విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దాని సాధన కోసం ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని వైస్ సర్పంచ్ సుమన్ తెలిపారు. శుక్రవారం వెంగళరాజుకుప్పం జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం చక్రధరరావ్ ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, సరస్వతి పూజ జరిపారు. వైస్ సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత స్థాయికి పదో తరగతి పరీక్షలే తొలి మెట్టు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఎంతో మంది ఉన్నతస్థాయికి చేరుకుంటున్నారని తెలిపారు. హెచ్‌ఎం చక్రాధరరావ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికీ బాల్యదశ చాలా కీలకమని, పదో తరగతిలోపు చదివిన చదివే ఆ విద్యార్థి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా సత్తా చాటి, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి, పాఠశాలతోపాటు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. సత్ప్రవర్తన కలిగిన స్నేహితులతో జత కట్టాలని తెలిపారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు పలు పాటలకు నృత్యం చేసి అలరించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఆదర్శప్రాయంగా మెలగాలి

కార్వేటినగరం: విద్యార్థి దశ నుంచే మంచి ప్రవర్తనతో ఇతరులకు ఆదర్శప్రాయంగా మెలగాలని ఎంఈఓ విజయకుమార్ అన్నారు. శుక్రవారం డీఎం పురం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకు రావడానికి కృషి చేయాలని సూచించారు. హెచ్‌ఎం కేశవులు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థి దశలో కీలకమైందన్నారు. ఉత్తమ మార్కులు సాధించి, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఎంపీటీసీ సభ్యుడు ధనశేఖర్ క్రీడా పోటీల్లో విజేతలకు రూ.15 వేలు నగదు బహుమతిని అందజేశారు. విద్యార్థులు సరస్వతి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఓం అక్షరాన్ని తీర్చిదిద్ది కొవ్వొత్తులు వెలిగించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.




పాలసముద్రం : విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న వైస్ సర్పంచ్, ఓం కారం వద్ద విద్యార్థులు, కార్వేటినగరం: ఓంకారం వద్ద కొవ్వొత్తులు వెలిగిస్తున్న విద్యార్థులు

వెదురుకుప్పం రోడ్డుకు మహర్దశ


రోడ్డు పనులను చేపడుతున్న కాంట్రాక్టర్

వెదురుకుప్పం: దశాబ్దాల దారి సమస్యకు మోక్షం లభించింది. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంత మంది పాలకులు వచ్చినా వెదురుకుప్పం గ్రామానికి వెళ్లే రోడ్డు ఆధునీకీకరణకు నోచుకోలేదు. వర్షం వస్తే ఛిద్రమయ్యే ఈ రోడ్డును బాగు చేయడంపై అధికారులు వహించిన నిర్లక్ష్యంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కానీ ఎట్టకేలకు ఈ రోడ్డుకు మహర్దశ వచ్చింది. ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ప్రత్యేక చొరవతో రోడ్డు బాగుపడనుంది. మండల పరిషత్ కార్యాలయం నుంచి వెదురుకుప్పం గ్రామానికి వెళ్లే రోడ్డు దుస్థితిలో ఉండడంతో స్థానికులు ఈ సమస్యను డిప్యూటీ సీఎం నారాయణస్వామి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన మంత్రి వెంటనే అధికారులతో సమీక్షించి, రోడ్డును ఆధునీకీకరించాలని ఆదేశించారు. దీంతో అధికారులు గ్రామీణ ఉపాధి హామీ నిధుల నుంచి రూ.39.5 లక్షలు మంజూరు చేశారు. సుమారు 440 మీటర్లు సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ఎంపీటీసీ సభ్యురాలు రాధిక, కాంట్రాక్టర్ పురందర్ రెడ్డి ఆధ్వర్యంలో పనులను చేపడుతున్నారు. నిర్మాణానికి సంబంధించి అవసరమైన మెటీరియల్‌ను సమకూర్చారు. ఇటీవల రోడ్డు నిర్మాణానికి సంబంధించి రాష్ట్ర భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చినుకు పడితే వాగును తలపించే రోడ్డుపై నడక నరకప్రాయంగా ఉండేదని స్థానికులు అంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు కూత వేటు దూరంలో ఉన్న రోడ్డు గురించి ఎవరూ పట్టించోక పోవడంతో మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పనులను చకాచకా చేస్తున్నట్లు కాంట్రాక్టర్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఇన్నాళ్లుగా ఈ రోడ్డు బాగు గురించి ఎవరూ పట్టించుకోలేదని, సీఎం జగనన్న ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి కృషితో దశాబ్దాల సమస్యకు మోక్షం లభించిందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.


శరవేగంగా జరుగుతున్న పనులు

ఉద్యోగులకు బాధ్యతలూ ముఖ్యమే


మాట్లాడుతున్న రాష్ట్ర సెక్రటరీ జనరల్ రాఘవరెడ్డి

పుత్తూరు: హక్కుల కోసం పోరాటం చేసే ఉద్యోగులు తమ బాధ్యతలను సైతం సక్రమంగా నిర్వర్తించాలని ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఎంవీ రాఘవరెడ్డి సూచించారు. స్థానిక ఏడీకే కల్యాణ మండపంలో శుక్రవారం తిరుపతి రీజనల్ అధ్యక్షుడు పి.షణ్ముగం అధ్యక్షతన ప్రాంతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. సమన్వయంతో సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. అలాగే తమ విధి నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. రాష్ట్ర సంఘం బాధ్యతలు చేపట్టి తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన రాఘవరెడ్డిని స్థానిక యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర అడిషినల్ సెక్రటరీ జనరల్ ఆర్.రమేష్‌బాబు, రాష్ట్ర మాజీ సెక్రటరీ జనరల్ పి.బాలచంద్రబాబు, రీజనల్ కార్యదర్శి ఆర్.మురళీధర్, డిస్కమ్ అధ్యక్షుడు కె.రాఘవేంద్రప్రసాద్, పుత్తూరు డివిజన్ కార్యదర్శి ఏ.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

నగరి : మున్సిపాలిటీలోని కొత్తపేట 12, 13 వార్డులకు చెందిన ఎన్‌టీఆర్ నగర్‌కు చెందిన 81 మంది మహిళలకు శుక్రవారం ఆయా వార్డుల కౌన్సిలర్లు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. కౌన్సిలర్లు మాట్లాడుతూ ఇన్ని పట్టాలు దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇంతవరకు ఇవ్వలేదన్నారు. మేలుకోరే వారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భూపాలన్, కామాక్షి, చిత్ర, కోఆప్షన్ సభ్యులు ఎల్లప్ప రెడ్డి, నాయకులు ఇళంగో, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


పట్టాలు అందుకున్న వారితో కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది

యుద్ధ ప్రాతిపదికన చెర్లోపల్లి రోడ్డు పనులు



మంత్రి రోజా చొరవతో బాగుపడిన చెర్లోపల్లి రోడ్డు, చెర్లోపల్లి రోడ్డు పనులు పూర్తి కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు, వైఎస్సార్ సీపీ నేతలు

పుత్తూరు: టీడీపీ నాయకుల కుతంత్రాలకు పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా తనదైన శైలిలో చెక్ పెట్టారు. రోజా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5 లక్షలు కేటాయించి మున్సిపాలిటీలోని 21వ వార్డు చెర్లోపల్లి రోడ్డు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించారు. ఈ సందర్భంగా చెర్లోపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కంచి సుబ్రమణ్యం మాట్లాడుతూ 2018 అక్టోబర్ 10వ తేదీన అప్పటి ఉమ్మడి చిత్తూరు జిల్లా కలెక్టర్ ఎస్‌డీఎఫ్ గ్రాంట్ కింద చెర్లోపల్లి రోడ్డు పనులకు రూ.55 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. 2019 మార్చి 31లోపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారని పేర్కొన్నారు. సదరు వర్కు చేపట్టిన టీడీపీ నాయకుడు ఏప్రిల్ 2024 నాటికి 45 శాతం పనులు మాత్రం చేసి వదిలేసినట్టు తెలిపారు. దీంతో సదరు పనికి సంబంధించిన నిధులు విడుదల కాలేదన్నారు. 2022 సెప్టెంబర్‌లో ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.25 లక్షలతో సీసీ రోడ్డు పనులకు టెండర్లు పిలిచిందన్నారు. దీనిపై టీడీపీ కాంట్రాక్టర్ 2023లో హైకోర్టులో కేసు వేయడంతో పనులు ఆగిపోయాయన్నారు. ఈ నేపథ్యంలో 2024 ఫిబ్రవరిలో జనరల్ ఫండ్స్ రూ.2 లక్షలతో క్రైషర్ డస్ట్‌తో రోడ్డు మరమ్మతు పనులకు టెండర్లు పిలిచినట్టు తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా టెండర్లు దక్కించుకున్న టీడీపీ కాంట్రాక్టర్ పనులు ప్రారంభించలేదని ఆరోపించారు. రోడ్డు పనులు జరగకుండా అడ్డుపడుతున్న టీడీపీ నాయకుల ఉదంతాన్ని గ్రామస్తులు మంత్రి రోజా దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి వెంటనే తన ట్రస్ట్ ద్వారా రూ.5 లక్షలతో క్రషర్ డస్ట్‌తో రోడ్డును 48 గంటల్లో పూర్తి చేయించి సమస్యను పరిష్కరించారని వెల్లడించారు. మంత్రి రోజాకు చెర్లోపల్లి గ్రామస్తులు, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జ్యోతి, చెర్లోపల్లి గ్రామ పెద్దలు గోపాల్‌యాదవ్, వెంకయ్యరెడ్డి, కుమార్ యాదవ్, శివయ్యయాదవ్, చెంగారెడ్డి, మునయ్య, కుమార్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, లోకనాథరెడ్డి, బాలకృష్ణ, ఆదీశ్వరయ్య, సుబ్రమణ్యంయాదవ్, రోసి మండడి, నీలకంఠారెడ్డి, జయరామయ్య, మున్సిపల్ చైర్మన్ ఏ.హరి, వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్, నాయకులు ఈశ్వరయ్యయాదవ్, శ్రీనివాసులు రెడ్డి, మనోహర్‌రెడ్డి, ఏకాంబరం, చిట్టిబాబు, లారీ మోహన్, మునిరత్నం, జయ బాబు, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.